శుభ
# తెలంగాణ
RNI-TELTEL/2017/72695
12 అక్టోబర్ 2022
బుధవారం | మేడ్చల్
సంపుటి : 5, సంచిక :224
ఎడిటర్: ఎన్ సీ శేఖర్
వెల: 4 రూ/.
Website: www.subhatelangana.in
Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## ఉస్మానియా యూనివర్సిటీలో కొనసాగుతోన్న విద్యార్థుల ఆందోళన



ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళన కొనసాగుతోంది. హాస్టల్స్ లో విద్యుత్ సరఫరా నిలిపివేయడంపై విద్యార్థులు రోడ్లపై బైఠాయించారు సెమిస్టర్ పరీక్షలు పూర్తవడంతో ఈనెల 26 వరకు విద్యార్థులకు హాలిడేస్ ఇచ్చారు ఓయూ అధికారులు. ఈ నెల 16 న గ్రూప్ వన్ పరీక్ష ఉండటంతో విద్యార్థులు పరీక్షకు ప్రిపేర్ అవుతున్నారు. ఇలాంటి సమయంలో హాస్టల్స్ లో కరెంట్, వాటర్ నిలిపివేసి.. హాస్టల్స్ ఖాళీ చేయమనడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీసీ రవీందర్ స్పందించి సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే అప్పటి వరకూ తమ నిరసనను కొనసాగిస్తామని తెలిపారు. యూనివర్సిటీ చరిత్రలోనే ఇలాంటి ఏ వీసీని మేము చూడలేదన్నారు విద్యార్థులు.



## టెక్నాలజీ, టాలెంట్ దేశానికి పిల్లర్స్

హైదరాబాద్(శుభ తెలంగాణ): టెక్నాలజీ, టాలెంట్ రెండు దేశానికి పిల్లర్స్ వంటివి అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఇవాళ ఐక్యరాజ్యసమితి రెండో ప్రపంచ జియోస్పేషియల్ ఇన్ఫర్మేషన్ కాంగ్రెస్ సదస్సు జరుగుతోంది. హైదరాబాద్ లోని నోవాటెల్లో ఈ సదస్సు జరుగుతోంది. ఈ నెల10న ప్రారంభమైన సదస్సు 14వ తేదీ వరకు జరుగనుంది. ఐక్యరాజ్య సమితితో పాటు కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. సదస్సులో 120 దేశాల నుంచి దాదాపు 2వేల మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రధాని మోడీ ఈ సదస్సులో వర్చువల్ గా పాల్గొని, ప్రసంగించారు. పర్యటన, ఆతిధ్యం,

వివరాలు 2లో..

# మోదీకి, బోడీకి బెదిరేది లేదు.. ఏం చేసుకుంటారో.. చేసుకోండి

### వాళ్లు కోమటిరెడ్డిలు కాదు.. కోవర్టు రెడ్డిలు.. కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

### ఆ రూ. 18 వేల కోట్లు ఇస్తే పోటీ నుంచి తప్పుకుంటాం.. తేల్చిచెప్పిన కేటీఆర్



హైదరాబాద్(శుభ తెలంగాణ): ప్రధాని నరేంద్ర మోదీతో పాటు బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. మోదీ, బోడీకి బెదిరిలేదు.. ఏం చేసుకుంటారో.. చేసుకోండి అని కేటీఆర్ తేల్చిచెప్పారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన టీఆర్ఎస్వీ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. గట్టిగా మాట్లాడిన వారిపై సీబీఐ, ఈడీ, ఐటీ దాడులు చేయిస్తరు. మోదీ, బోడీ, నీ ఈడీ మా వెంట్రుక కూడా పీకలేరు. ఏం చేసుకుంటవో చేసుకోపో. చావనైనా చస్తాం.. నీకు మాత్రం లొంగిపోయే ప్రసక్తే లేదు. తప్పు చేయనోళ్లు ఎవరికీ భయపడరు. ఆరోపణలు మోదీ మీద వచ్చాయి. శ్రీలంక దేశంలో అక్కడి ప్రభుత్వ పెద్దలు, విద్యుత్ రంగ సంస్థ అధిపతి.. మోదీ మీద ఆరోపణలు చేశారు. రూ. 6 వేల కోట్ల కాంట్రాక్ట్ గౌతం అదానీకి ఇవ్వాలని ఒత్తిడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. నీకు నీతి, సిగ్గు, మానం ఉంటే దాని మీద వివరణ ఇవ్వండి. అది వాస్తవమా? కాదా? చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. దీనిపై ప్రజలకు సంజాయిషీ ఇవ్వాలన్నారు.

**బీఆర్ఎస్‌ను బరాబర్ పరిచయం చేస్తాం..**

దేశం ఒక వైపు పేదరికంలోకి పోతోంది. నిరుద్యోగం పతాక స్థాయికి చేరింది. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటాయి. 8 ఏండ్లలో మోదీ చేసిందేమీ లేదని కేటీఆర్ ధ్వజమెత్తారు. పేదలున్న దేశంగా భారత్ మారింది. ధనవంతులే ధనవంతులుగా మారిపోతున్నారు. ఒక అదానీ, రాజగోపాల్ రెడ్డి ధనవంతులైతే ఈ దేశ ప్రజల భాగ్య రేఖలు మారిపోతాయా? అని ప్రశ్నించారు. మన తెలంగాణ మోడల్‌ను దేశానికి చూపేందుకే భారత్ రాష్ట్ర సమితి అని పెడుతున్నాం. బరాబర్ పరిచయం చేస్తాం. గుజరాత్ మోడల్‌తో దేశాన్ని గోల్‌మాల్ చేసినప్పుడు , బ్రహ్మాండంగా పని చేస్తూ, పేదవారికి అండగా ఉన్న తెలంగాణ రాష్ట్ర సమితి, భారత్ రాష్ట్ర సమితి ఎందుకు కావొద్దు. ఇక్కడ ఎవరెవరో రాజకీయం చేయొచ్చు. కానీ తెలంగాణ వారు బయటకు వెళ్లి రాజకీయం చేయొద్దా? తెలంగాణకు చేసినట్లే.. దేశంలోని ఇతర ప్రాంతాలకు మన అభివృద్ధిని విస్తరిద్దాం. బలంగా గులాబీ జెండాను ఇతర ప్రాంతాల్లో నాటుదామని కేటీఆర్ పిలుపునిచ్చారు.

**ఆ రూ. 18 వేల కోట్లు ఇస్తే పోటీ నుంచి తప్పుకుంటాం..**

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి రూ. 18 వేల కోట్ల కాంట్రాక్ట్‌ను కట్టబెట్టిన మాదిరిగానే.. మా నల్లగొండ జిల్లా అభివృద్ధికి కూడా ఆ

వివరాలు 2లో..

## ఓయూలో పీహెచ్‌డీ పట్టా సాధించిన ఎమ్మెల్యే సీతక్క



హైదరాబాద్(శుభ తెలంగాణ): ములుగు ఎమ్మెల్యే సీతక్క ఓ విద్యార్థిని మాదిరిగా పరిశోధన చేసి.. ఆ పరిశోధనా పత్రాన్నిఉస్మానియా వర్సిటీకి సమర్పించి పీహెచ్‌డీ పట్టా సాధించారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో గుత్తికోయ గిరిజనుల సామాజిక స్థితిగతులపై అధ్యయనం చేసిన సీతక్క.. ఆ అంశంపై పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. పొలిటికల్ సైన్స్‌లో ఆమె పూర్తి చేసిన ఈ పరిశోధనకే ఆమెకు వర్సిటీ అధికారులు మంగళవారం పీహెచ్‌డీ పట్టాను అందించారు. ఈ సందర్భంగా సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నక్సలైట్‌గా ఉన్నప్పుడు తాను లాయర్ అవుతాననుకోలేదని, లాయర్‌గా ఉన్నప్పుడు ఎమ్మెల్యే అవుతాననుకోలేదని, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పీహెచ్‌డీ సాధిస్తానని అనుకోలేదన్నారు. ఇప్పుడు తనను డాక్టర్ సీతక్క అని పిలవొచ్చని కూడా ఆమె అన్నారు. ప్రజలకు సేవ చేయడం, జ్ఞానాన్ని పొందడం తనకు అలవాటని సీతక్క చెప్పారు.

## ధరణి పోర్టల్ దేశంలోనే పెద్ద స్కాం



హైదరాబాద్(శుభ తెలంగాణ): సీఎం కేసీఆర్ కుటుంబం 18 లక్షల ఎకరాలను ఆక్రమించుకోవడానికే ధరణి పోర్టల్ ను తీసుకొచ్చారని మునుగోడు బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు భూములన్నీ కేసీఆర్ కుటుంబం చేతిలోకి వెళ్లిపోయాయన్నారు. " ధరణి పోర్టల్ దేశంలోనే పెద్ద స్కాం. 'ధరణి' వచ్చాక 24 లక్షల ఎకరాల భూములను హోల్డ్ చేశారు.. 6 లక్షల ఎకరాలను హోల్డ్ చేసి, డబ్బులు తీసుకున్నాక రిలీజ్ చేశారు. 18 లక్షల కోట్ల విలువైన భూములు కేసీఆర్ కుటుంబం చేతిలో ఉన్నాయి" అని ఆయన ఆరోపణలు చేశారు. " వేలాది ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టారు. డబ్బులిస్తేనే నిషేధిత జాబితా నుంచి తీసేస్తున్నరు" అని చెప్పారు.

**శ్వేతపత్రం రిలీజ్ చేయాలి**

నిషేధిత జాబితాలోని భూములపై రాష్ట్ర సర్కారు శ్వేతపత్రం రిలీజ్ చేయాలని

వివరాలు 2లో..

## సుప్రీంకోర్టు తదుపరి సీజేఐగా జస్టిస్ డి.వై. చంద్రచూడ్



న్యూఢిల్లీ : భారత తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నియమితులు కానున్నారు. సుప్రీంకోర్టు 50వ సీజేగా ఆయన పేరును ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యు.యు. లలిత్ ప్రతిపాదించారు. ఈ మేరకు మంగళవారం సర్వోన్నత న్యాయస్థానంలో జరిగిన ఫుల్ కోర్టు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. నిబంధన ప్రకారం.. ఈ ప్రతిపాదనను ప్రస్తుత సీజేఐ లేఖ రూపంలో కేంద్ర న్యాయశాఖకు పంపుతారు. ఆ లేఖను కేంద్ర న్యాయశాఖ ప్రధానమంత్రి పరిశీలన కోసం పంపనుంది. ఆయన ఆమోదం తర్వాత రాష్ట్రపతికి చేరుకుంటుంది. అంతిమంగా రాష్ట్రపతి అనుమతితో తదుపరి ప్రధాన న్యాయమూర్తి బాధ్యతలు చేపడతారు. ప్రస్తుత సీజేఐ జస్టిస్ యు.యు. లలిత్ నవంబరు 8వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. సంప్రదాయం ప్రకారం సీజేఐ తన

వివరాలు 2లో..

## కేటీఆర్ ఢిల్లీకి కోవర్టు కాకుంటే జైల్లో ఊచలు లెక్కబెట్టు



హైదరాబాద్(శుభ తెలంగాణ): మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమ సారథి.. ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డ తనను కోవర్ట్ అనటానికి కేటీఆర్ కు సిగ్గు లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టుమని పది ఎకరాలు లేని కేటీఆర్ కు వేల కోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయో సమాధానం చెప్పాలన్నారు. కేటీఆర్ ఢిల్లీకి కోవర్టువు కాదని ..ఒట్టేసి చెప్పే దమ్ము, ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. అవినీతి కుంభకోణాలకు కేటీఆర్ కోవర్టు అని ఆరోపించారు. కేటీఆర్ ఢిల్లీకి కోవర్టు కాకుంటే ఎప్పుడో జైల్లో ఊచలు లెక్కబెట్టేవారని కోమటిరెడ్డి ఆరోపించారు. కాళేశ్వరంతో పాటు ప్రతి ప్రాజెక్ట్ లోనూ కల్వకుంట్ల ఫ్యామిలీకి కమీషన్లు వెళ్తున్నమాట నిజం కాదా అని ప్రశ్నించారు. తాను నిజాయితీతో నిప్పులా జీవిస్తున్నానన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి..కేసీఆర్ కుటుంబంలా

వివరాలు 2లో..

## ఇలాంటి చర్యలతో మునుగోడులో కాంగ్రెస్ గెలుపును అడ్డుకోలేరు



- చండూర్ లో కాంగ్రెస్ కార్యాలయాన్ని దగ్ధం చేసిన ఘటనపై రేవంత్ ఆగ్రహం
- కాంగ్రెస్ కు వస్తున్న ఆదరణను చూడలేకే ఇలా చేస్తున్నారని మండిపాటు
- బాధ్యులను 24 గంటల్లో అరెస్ట్ చేయాలని డిమాండ్

హైదరాబాద్(శుభ తెలంగాణ): మునుగోడు నియోజవర్గంలోని చండూర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని దగ్ధం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయాలను తగులబెట్టినా, దిమ్మెలను కూల్చినా మునుగోడులో ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని అన్నారు. ఇలాంటి చర్యలతో కాంగ్రెస్ గెలుపును అడ్డుకోలేరని చెప్పారు.


వివరాలు 2లో..

## తెలంగాణ సర్కారుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

- తెలుగు రాష్ట్రాల మధ్య విద్యుత్ ఉద్యోగుల విభజనపై వివాదం
- ఏపీ నుంచి రిలీవ్ అయిన 84 మందికి పోస్టింగ్‌లు ఇవ్వని తెలంగాణ
- సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఉద్యోగులు
- కోర్టు ధిక్కరణ కింద విద్యుత్ శాఖ అధికారులను జైలుకు పంపడమొక్కటే మార్గమన్న ధర్మాసనం
- చివరి అవకాశం ఇస్తున్నామని హెచ్చరిక

వివరాలు 2లో..

హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలుగు రాష్ట్రాల మధ్య విద్యుత్ ఉద్యోగుల విభజనకు సంబంధించి జరిగిన విచారణ సంద ర్భంగా సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మంగళవారం తెలంగాణ సర్కారుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏపీ నుంచి రిలీవ్ అయిన 84 మంది విద్యుత్ ఉద్యోగులకు తక్షణమే పోస్టింగ్‌లు ఇవ్వాలని తెలంగాణకు ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంలో చివరి అవకాశం



ఇస్తున్నామన్న ధర్మాసనం... 2 వారాల్లోగా జస్టిస్ ధర్మాధికారి నివేదికను అమలు చేయాలని

## రాజాసింగ్ పీడీయాక్ట్ కేసులో ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం



హైదరాబాద్(శుభ తెలంగాణ): రాజాసింగ్ పీడీ యాక్ట్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఇప్పటివరకు ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. నాలుగు వారాలు గడుస్తున్నా ఎందుకు కౌంటర్ దాఖలు చేయలేదని న్యాయస్థానం ప్రశ్నించింది. మరో రెండు వారాల సమయం కావాలని ప్రభుత్వం కోర్టును కోరింది.

ఇప్పటికే పీడీ యాక్ట్ అడ్వైజరీ బోర్డ్ విచారణ పూర్తయిందని ప్రభుత్వం

వివరాలు 2లో..

# టెక్నాలజీ, టాలెంట్ దేశానికి పిల్లర్స్

-మొదటి పేజి తరువాయి

సాంస్కృతిక, సంప్రదాయంకు ప్రాధాన్యత ఇచ్చే హైదరాబాద్ లో సదస్సు జరగడం గొప్ప విషయమని మోడీ అన్నారు. ఎవరూ వెనకబడి ఉండకూడదు అనే నినాదంతో ఈ సదస్సు జరుగుతుందన్నారు. టెక్నాలజీ, టాలెంట్ దేశ అభివృద్ధికి దోహదపడుతాయని అన్నారు. జియోస్పేషియల్ తో గ్రామీణ ప్రాంతాలకు ఎంతో మేలు జరుగుతుందని మోడీ తెలిపారు. టెక్నాలజీతో భారతదేశం చాలా వేగంగా ముందుకు వెళుతుందన్నారు.

## ఇవాళ చండూరు ఘటన జరిగింది... రేపు మా కార్యకర్తలను చంపినా అడిగేవారెవ్వరు?: వీహెచ్

- చండూరులో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో మంటలు
- ప్రమాదం కాదంటున్న కాంగ్రెస్ నేతలు
- ప్రత్యర్థి పార్టీల కుట్ర అని ఆరోపణ
- ఈ ఘటనను తేలిగ్గా తీసుకోరాదన్న వీహెచ్



మునుగోడు నియోజకవర్గం చండూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మంటల్లో చిక్కుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. చండూరులో ఇవాళ రేవంత్ రెడ్డి సభ జరగనున్న నేపథ్యంలో ఈ ఘటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఇది ప్రమాదవశాత్తు జరిగింది కాదని, కచ్చితంగా ప్రత్యర్థి పార్టీల చర్యేనని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ఈ ఘటనపై స్పందించారు. ఈ ఘటనను ఉపేక్షించరాదని, ఇవాళ ఈ ఘటన జరిగింది, రేపు మరొకటి జరుగుతుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని కూడా వదిలేసి తాడోపేడో తేల్చుకోవడానికి కూర్చున్నారని వెల్లడించారు. ఎందుకంటే, ఈ ఘటనను తేలిగ్గా వదిలిస్తే, రేపు తమ కార్యకర్తలను చంపేసినా అడిగేవారెవ్వరు? అని వీహెచ్ వ్యాఖ్యానించారు. చండూరు ఘటనపై ప్రభుత్వం, ఎన్నికల సంఘం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కారకులను శిక్షించాలని, లేకపోతే తాము ధర్నా చేపట్టాల్సి ఉంటుందని వీహెచ్ హెచ్చరించారు.

# రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీచేయాలి




నిరుద్యోగులను సీఎం కేసీఆర్ దారుణంగా మోసం చేశారని వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. షర్మిల కామారెడ్డి జిల్లా నిజాం సాగర్ మండల కేంద్రంలో నిరుద్యోగ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన షర్మిల.. నోటిఫికేషన్లు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. %హా=% హయాంలో మూడు సార్లు నోటిఫికేషన్ లు ఇచ్చారని..ప్రైవేట్ రంగంలో లక్షల ఉద్యోగాలు సృష్టించారని చెప్పారు. ఇప్పుడు బంగారు తెలంగాణ అని చెప్పి ఆత్మహత్యల తెలంగాణగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోటిఫికేషన్లు లేక రాష్ట్రంలో 54 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. తెలంగాణలో నిరుద్యోగం పెరగడానికి కారణం కేసీఆరే అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి 8 ఏండ్లు అవుతున్నా.. నోటిఫికేషన్లు వేయడం కేసీఆర్ కి చేతకావడం లేదని షర్మిల ఆరోపించారు. నోటిఫికేషన్లు లేక ఉద్యోగాలు రాక.. నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు రాకపోవడంతో నిరుద్యోగుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారన్నారు. నిరుద్యోగుల పక్షాన కనీసం ప్రతిపక్షాలు పోరాటం చేయడం లేదన్నారు. పార్టీ పెట్టక ముందే నిరుద్యోగుల కోసం 72 గంటల దీక్ష చేశానని..తన పోరాటంతోనే రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్య ఉందనే విషయం బయటకు వచ్చిందన్నారు. నిరుద్యోగులవి ఆత్మహత్యలు కావని....కేసీఆర్ చేసిన హత్యలు అన్నారు. సీఎం కేసీఆర్ కి అసలు పరిపాలన చేతకాదన్నారు షర్మిల. ఉద్యోగాలు కల్పించే విషయంపై ఆయనకు కనీస అవగాహన లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి ఏనాడైనా సచివాలయానికి వచ్చారా అని నిలదీశారు. ఫామ్ హౌస్ నుంచి పాలన చేస్తే ఇలానే ఉంటుందన్నారు. తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని.. ఊరించి ఊరించి 20 వేల ఉద్యోగాలను నోటిఫికేషన్లు ఇచ్చారని దుయ్యబట్టారు. ఒక్కో ఉద్యోగానికి 900 మంది పోటీ ఉందన్నారు. ఉద్యోగాలు లేక డిగ్రీలు,పీజీలు చదివి ఆటో నడిపే పరిస్థితికి వచ్చిందన్నారు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. కల్వకుంట్ల ఫ్యామిలీలో అందరూ ఉన్నత పదవులు అనుభవిస్తున్నారని చెప్పారు. కేసీఆర్ బిడ్డలు రాజ్యాలు ఏలాలి ..ప్రజల బిడ్డలు మాత్రం హమాలి పని చేసుకోవాలా ? అని షర్మిల ప్రశ్నించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తుందన్నారు. వెల్ఫేర్ హాస్టళ్లలో విద్యార్థులకు కప్పలు, పురుగులు పట్టిన బియ్యంతో భోజనం పెడుతున్నారని విమర్శించారు. ఇక ఫీజురియింబర్స్ మెంట్ పథకం అటకెక్కిందన్నారు. మూడేండ్లుగా రూ.3,500 కోట్ల ఫీజుల బకాయిలు పడ్డాయని తెలిపారు. విద్యార్థులు ఫీజులు కట్టలేక కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. ఇక విశ్వ విద్యాలయాలను కేసీఆర్ పట్టించుకోవడం లేదన్నారు. ప్రొఫెసర్ పోస్ట్ లను భర్తీ చేయక ఉన్నత విద్య గందరగోళంలో పడిందన్నారు. విద్యార్థులకు ఇంత అన్యాయం చేస్తున్నా.. బీజేపీ,కాంగ్రెస్ లు ఏనాడు కేసీఅర్ ఆగడాలను ప్రశ్నించడం లేదన్నారు. ప్రజలు అధికారం ఇస్తే వైఎస్సార్ సంక్షేమ పాలన తిరిగి తీసుకువస్తానని షర్మిల చెప్పారు. వైఎస్సార్ లా ప్రతి పథకాన్ని అద్భుతంగా అమలు చేసి చూపిస్తానన్నారు. అధికారంలోకి వస్తే భారీగా ఉద్యోగాల కల్పనపైనే తన తొలి సంతకం పెడతానని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ ద్వారా లోన్లు మంజూరు చేయాలన్నారు. నిరుద్యోగ సమస్యపై వెంటనే పరిష్కారం చూపించాలన్నారు. లేకుంటే రాజీనామా చేసి దళిత బిడ్డను ముఖ్యమంత్రి చేయాలని కేసీఆర్ ను డిమాండ్ చేశారు.

# సుప్రీంకోర్టు తదుపరి సీజేఐగా జస్టిస్ డి.వై. చంద్రచూడ్

-మొదటి పేజి తరువాయి

తర్వాత ఆ పదవిని చేపట్టేందుకు సుప్రీంకోర్టులోని అత్యంత సీనియర్ న్యాయమూర్తి పేరును సిఫార్సు చేస్తారు. ఆ లెక్కన జస్టిస్ యు.యు. లలిత్ తర్వాత జస్టిస్ డి.వై. చంద్రచూడ్ అత్యంత సీనియర్‌గా ఉన్నారు. జస్టిస్ చంద్రచూడ్ నవంబరు 9న ప్రమాణస్వీకారం చేసే అవకాశముంది. ఈ పదవిలో ఆయన రెండేళ్ల పాటు కొనసాగుతారు. 2024 నవంబరు 10న ఆయన పదవీ విరమణ చేస్తారు.

**జస్టిస్ చంద్రచూడ్ ప్రస్థానమిది**

జస్టిస్ ధనుంజయ యశ్వంత్ చంద్రచూడ్ 1959 నవంబరు 11న మహారాష్ట్రలో జన్మించారు. ఆయన తండ్రి యశ్వంత్ విష్ణు చంద్రచూడ్ కూడా భారత ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. దేశ చరిత్రలో అత్యధిక కాలం కొనసాగిన సీజేఐగా గుర్తింపు పొందారు. ఢిల్లీ యూనివర్శిటీ నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందిన జస్టిస్ డి.వై. చంద్రచూడ్ తొలుత బాంబే హైకోర్టులో సీనియర్ న్యాయవాదిగా పని చేశారు. 1998లో భారత అదనపు సొలిసిటర్ జనరల్‌గా సేవలందించారు. ఆ తర్వాత 2000 సంవత్సరంలో బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగానూ వ్యవహరించారు. 2016లో పదోన్నతిపై సుప్రీంకోర్టులో నియమితులయ్యారు. 2021 నుంచి సుప్రీంకోర్టు కొలీజియంలో సభ్యుడిగా కొనసాగుతున్నారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీకి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గానూ వ్యవహరిస్తున్నారు. గోప్యతా హక్కు, శబరిమలలో మహిళల ప్రవేశం సహా అనే కీలక కేసుల్లో తీర్పులు వెలువరించిన ధర్మాసనాల్లో జస్టిస్ చంద్రచూడ్ ఉన్నారు.

# మోదీకి, బోడీకి బెదిరేది లేదు.. ఏం చేసుకుంటారో.. చేసుకోండి

-మొదటి పేజి తరువాయి

స్థాయిలో నిధులు ఇవ్వండి.. పోటీ నుంచి తప్పుకుంటామని టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ విషయంలో మంత్రి జగదీశ్ రెడ్డి నిన్న చేసిన మాటలకు టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కట్టుబడి ఉంటానని కేటీఆర్ స్పష్టం చేశారు.

**వాళ్లు కోమటిరెడ్డిలు కాదు.. కోవర్టు రెడ్డిలు..**

కోమటిరెడ్డి బ్రదర్స్‌పై టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వాళ్లు కోమటిరెడ్డిలు కాదు.. కోవర్టు రెడ్డిలు అని కేటీఆర్ పేర్కొన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌ను మోదీ తన బుట్టలో వేసుకున్నారని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన టీఆర్ఎస్వీ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. మిషన్ భగీరథ పథకాన్ని నీతి ఆయోగ్ మెచ్చుకుని, ఈ పథకాన్ని దేశం మొత్తం అమలు చేయండని కేంద్రానికి సూచించింది. మిషన్ భగీరథకు రూ. 19 వేల కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ సిఫారసు చేసింది. ఫ్లోరోసిస్ సమస్యతో బాధపడుతున్న మునుగోడు ప్రజల కోసం రూ. 19 వేల కోట్లు ఇవ్వమంటే మోదీకి మనసు ఒప్పలేదు. కానీ కాంట్రాక్టర్ రాజగోపాల్ రెడ్డికి మాత్రం రూ. 18 వేల కోట్ల కాంట్రాక్ట్ ఇచ్చారు.

ఇక అన్నదమ్ముళ్లను బుట్టలో వేసుకున్నారు. ఈయనేమో బీజేపీలోకి జొర్రిండు. అన్ననేమో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్తున్నారట.. ఎలక్షన్ అయిపోయాక తిరిగి వస్తడట. అన్న కాంగ్రెస్ ఎంపీ, ఈయనేమో బీజేపీలో జొర్రిన నేత. వీళ్లిద్దరూ కోమటిరెడ్డిలు కాదు.. కోవర్ట్ రెడ్డిలు. కోవర్ట్ ఆపరేషన్లు చేసేటోళ్లు వీరు. ఈ చిల్లర రాజకీయాన్ని మునుగోడు ప్రజలకు తెలియజెప్పాలి. గల్లిగల్లీకి, ఇంటింటికీ ఈ విషయాన్ని చెప్పాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు.

# ధరణి పోర్టల్ దేశంలోనే పెద్ద స్కాం

-మొదటి పేజి తరువాయి

రాజగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. “ధరణి పోర్టల్ ను ఐఎల్ఎఫ్ఎస్ అనే ప్రైవేటు సంస్థ నిర్వహిస్తోంది. వాళ్ల చెప్పుచేతల్లో ధరణి పోర్టల్ నడుస్తోంది. భూములన్నీ వాళ్ల కంట్రోల్ లోనే ఉన్నాయి. ఇది రూ.18 లక్షల కోట్ల విలువైన స్కామ్. సామాన్యులకు, తెలంగాణ ప్రజలకు తెలవకుండా ఈ స్కాం చేస్తున్నరు” అని రాజగోపాల్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ఫ్యామిలీ చేతిలో ఉన్న భూములపై సీబీఐ దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై గవర్నర్ తమిళిసైకి వినతిపత్రం సమర్పిస్తామన్నారు. ఈవిషయాన్ని ప్రధానమంత్రి, కేంద్ర హోం మంత్రి, కేంద్ర దర్యాప్తు సంస్థల దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. “కేసీఆర్ 2013 లో తనకు 60 ఎకరాలు ఉన్నట్లు చెప్పారు.. కానీ ప్రస్తుతం ఫామ్ హౌస్ సహా దాదాపు 600 ఎకరాలు కేసీఆర్ బినామీల పేరిట ఉన్నాయి” అని చెప్పారు. “కేటీఆర్ కు జన్వాడ లో ఫామ్ హౌస్ ఎక్కడిది ? వేల కోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చినయ్ అనేది కేంద్ర ప్రభుత్వ సంస్థలు బయటికి తీసుకొస్తయి.. వాళ్లు జైలుకు పోక తప్పదు” అని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

**మునుగోడులో టీఆర్ఎస్ ధన ప్రవాహం**

టీఆర్ఎస్ కు చెందిన 86 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు వచ్చి మునుగోడులో ధన ప్రవాహం చేస్తున్నారని రాజగోపాల్ రెడ్డి అన్నారు. “ కాషాయ కండువా కప్పుకున్న వాళ్లను బెదిరిస్తున్నరు. ఇది ధర్మ యుద్ధం.. మునుగోడు ప్రజలకు కేసీఆర్ కుటుంబానికి మధ్య ఈ యుద్ధం జరుగుతోంది” అని ఆయన తెలిపారు. 2009 నుంచి ఇప్పటివరకు తాను అధికారంలో లేకున్నా అసెంబ్లీలో, బయట ప్రజల కోసం పొట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. కాంట్రాక్టుల కోసం అమ్ముడుపోయానని తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. అవన్నీ నిరాధార ఆరోపణలని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు సీమాంధ్ర పెట్టుబడిదారులకు అప్పనంగా కేసీఆర్ సర్కారు లక్షల కోట్ల కాంట్రాక్టులు ఇచ్చిందని రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద జరిగిన దోపిడీ బయటికి రావాల్సిన అవసరం ఉందన్నారు. వేల కోట్లు ఖర్చు పెట్టినా మునుగోడు ప్రజలు టీఆర్ఎస్ కు బుద్ధి చెప్పి తీరుతారని వ్యాఖ్యానించారు.

# తెలంగాణ సర్కారుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

-మొదటి పేజి తరువాయి

స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నివేదిక అమలు అయ్యిందా?, లేదా? అన్న విషయంపై ఈ నెల 31న మరోమారు సమీక్ష చేపట్టనున్నట్లు కూడా సుప్రీంకోర్టు తెలిపింది. తెలుగు నేల రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత విద్యుత్ ఉద్యోగుల విభజనకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ వివాదాన్ని పరిష్కరించకుండా తమ జీవితాలతో రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఆటలాడుకుంటున్నాయని ఆరోపిస్తూ విద్యుత్ ఉద్యోగులు సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై ఇప్పటికే విచారణను పూర్తి చేసిన సుప్రీంకోర్టు ఉద్యోగుల విభజనకు సంబంధించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాల మేరకు తెలంగాణ నుంచి రిలీవ్ అయిన ఉద్యోగులకు ఏపీ పోస్టింగ్‌లు ఇవ్వగా... ఏపీ నుంచి రిలీవ్ అయిన వారిలో కొందరికి పోస్టులు ఇచ్చిన తెలంగాణ ఇంకో 84 మందికి ఇంకా పోస్టింగ్‌లు ఇవ్వలేదు. దీనిపై 84 మంది ఉద్యోగులు తిరిగి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఉద్యోగులు దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. కోర్టుల ఆదేశాలను తెలంగాణ సర్కారు అమలు చేయడం లేదని ఈ సందర్భంగా ఉద్యోగులు ధర్మాసనానికి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో కలగజేసుకున్న ధర్మాసనం... ఉద్దేశపూర్వకంగానే కోర్టుల ఆదేశాలు ఉల్లంఘించారంటూ తెలంగాణ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే... కోర్టు ధిక్కరణ కింద విద్యుత్ శాఖ అధికారులకు జైలు శిక్షే పరిష్కారమని కూడా కోర్టు వ్యాఖ్యానించింది. 84 మంది ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇచ్చేందుకు చివరి అవకాశం ఇస్తున్నామని తెలిపింది.

# ఓయూలో పీహెచ్‌డీ పట్టా సాధించిన ఎమ్మెల్యే సీతక్క

-మొదటి పేజి తరువాయి

తన చివరి శ్వాస వరకు ఈ రెండు లక్షణాలను ఆపనని తెలిపారు. ఓయూ మాజీ వైస్ ఛాన్సలర్, ప్రస్తుతం మణిపూర్ వర్సిటీ ఛాన్సలర్‌గా పనిచేస్తున్న ప్రొఫెసర్ తిరుపతి రావు మార్గదర్శకత్వంలో సీతక్క తన పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఎమ్మెల్యేగా ఉంటూ పీహెచ్‌డీ సాధించిన సీతక్కకు సోషల్ మీడియా వేదికగా ప్రశంసల వర్షం కురుస్తోంది.

# రాజాసింగ్ పీడీయాక్ట్ కేసులో ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం

-మొదటి పేజి తరువాయి

కోర్టుకు తెలిపింది. బోర్డ్ నిర్ణయం పెండింగ్?లో ఉందని చెప్పింది. ఈ నెల 20లోపు కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని న్యాయస్థానం ఆదేశించింది. కౌంటర్ దాఖలుకు గడువు పొడిగించేది లేదని హైకోర్టు తేల్చిచెప్పింది.

# కేటీఆర్ ఢిల్లీకి కోవర్టు కాకుంటే జైల్లో ఊచలు లెక్కబెట్టు

-మొదటి పేజి తరువాయి

కమీషన్లతో బతకడం లేదన్నారు. రాజకీయమంటే.. .. అప్పనంగా అధికారం అనుభవిస్తూ వేల కోట్ల అవినీతి చేయడం కాదన్నారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరుల ఆత్మలు ఘోషిస్తుంటే ..విదేశీ పర్యటనల్లో కేటీఆర్ఎంజాయ్ చేయడం సమంజసం కాదన్నారు. కేటీఆర్ భాష,పద్ధతి బాగాలేదని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ చదివింది అమెరికాలోనా..! గుంటూరు గల్లీల్లోనా..? అంటూ ప్రశ్నించారు. అసలు తెలంగాణ ఎలా వచ్చిందో కేటీఆర్ కు తెలుసా అని నిలదీశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం మంత్రిగా ఉన్నతమైన హోదాను.. గడ్డిపోచలా వదిలేశానని చెప్పారు. తాను చేపట్టిన ఉద్యమం ఉప్పెనై రగిలితే.. తెలంగాణ వచ్చిందనే విషయం తెలియకుంటే కేటీఆర్ అడిగి తెలుసుకోవాలన్నారు.

# ఇలాంటి చర్యలతో మునుగోడులో కాంగ్రెస్ గెలుపును అడ్డుకోలేరు

-మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేకే ఇలాంటి పనులు చేస్తున్నారని అన్నారు. టీఆర్ఎస్, బీజేపీ కేడర్ కుమ్మక్కై తమ కేడర్ ను బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని 24 గంటల్లో అరెస్ట్ చేయాలని... లేనిపక్షంలో జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు తాను ధర్నా చేస్తానని అన్నారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా టీఆర్ఎస్, బీజేపీలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలను చేపడతామని చెప్పారు.

# ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులకు కఠిన చర్యలు తప్పనిసరి - జిల్లా కలెక్టర్ అనుదీప్






- **2013 సంవత్సరం నుండి అక్టోబర్ 2022 వరకు జిల్లాలో 728 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు**
- **ఎస్సీ, ఎస్టీలపై దాడులకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా శిక్షలు అమలయ్యేలా చర్యలు - ఎస్పి డాక్టర్ వినీత్**

ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులకు సంబంధించి భాదితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో ఎస్సీ అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్సు అండ్ మానిటరింగ్, సఫాయి కర్మచారుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ చట్టం అమలుతో పాటు ప్రభుత్వ పథకాలు ద్వారా లబ్దిచేకూరేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. 2013 సంవత్సరం నుండి అక్టోబర్ 2022 వరకు జిల్లాలో 728 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని, వాటిలో 120 కేసులు తప్పుడు కేసులుగా నిరూపణ జరిగినట్లు చెప్పారు. 608 కేసులు నిరూపణ జరిగాయని, వాటిలో 539 కేసులకు చార్జిషీట్ జరిగినట్లు చెప్పారు. 8 కేసుల్లో శిక్ష అమలు జరిగినట్లు చెప్పారు. 223 కేసుల్లో నిర్దోషులుగా విడుదలైయ్యారని, 306 కేసులు పెండింగ్ ఫర్ ట్రయల్ దశలో ఉన్నాయని, 71 కేసులు దర్యాప్తు దశలో ఉన్నట్లు చెప్పారు. కేసులు నిరూపణ జరిగిన వాటికి 4.75 లక్షల రూపాయలు పరిహారం అందచేసినట్లు చెప్పారు. సఫాయి కర్మచారుల గురించి మాట్లాడుతూ మనుషులతో మల, మూత్రాలు ఎత్తివేపించడం నేరమని చెప్పారు. సఫాయి కర్మచారులపై జరిగే దాడులు, అత్యాచారాలు నిరోదానికి కమిటి ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇంటి యజమానులు మల, మూత్రాలను సెప్టిక్ ట్యాంకులోకి వదల కుండా మురుగుకాల్వలోకి వదిలేస్తున్నారని, కమిటి సభ్యులు అప్పారావు చేసిన సూచనను పరిగణలోకి తీసుకున్న కలెక్టర్ తక్షణం చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లుకు ఆదేశాలు జారీ చేయాలని డిఆర్డీకు సూచించారు. అంబేద్కర్ భవనం ఆధీనీకరణకు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారుల ద్వారా అంచనా నివేదికలు అందచేయాలని ఎస్సీ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్రూషియల్ నిధులు ద్వారా ఎస్సీ వసతిగృహాల మరమ్మత్తులు చేపడుతున్నామని,ఎస్సీ వసతిగృహాలు రోల్ మాడల్ గా నిలవాలని, పనులన్నీ రెండు నెలల్లో పూర్తి చేయాలని చెప్పారు. ఎస్సీలకు ఉన్నత విద్యను అందించేందుకు ఎస్సీ వసతిగృహాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఎస్పి డాక్టర్ వినీత్ మాట్లాడుతూ దర్యాప్తు దశలో ఉన్న 71 కేసులు సత్వర విచారణ పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా శిక్షలు అమలయ్యేలా చూస్తామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరిగినపుడు పోలీసు నమోదు సమాచారాన్ని కమిటి సభ్యులకు తెలియచేయాలని చెప్పారు. 15 కేసులను న్యాయ సలహాలు కోరినట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదుకు కులధృవీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులు నిరోధానాకి ఎన్జిఓల సహకారం చాలా అవసరమని ఆయన సూచించారు. నేర నిరూపణ జరిగిన కేసుల్లో భాదితులకు పరిహారాన్ని అందించేందుకు తక్షణ చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఎస్సీ, ఎస్టీ కమిటి సభ్యులు సౌమ్యానాయక్, లక్ష్మీబాయి, రవికుమార్ మాట్లాడుతూ కేసులు నమోదులో కుల ధృవీకరణ జారీలోజాప్యం జరుగకుండా చూడాలని కోరారు. రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులైన దళితులకు దళితబంధు అమలు చేయాలని కోరారు. సఫాయికర్మచారుల సంఘ సభ్యులు భూపతి అప్పారావు మాట్లాడుతూ సఫాయి కర్మచారులకు ఎస్సీ కార్పోరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని చెప్పారు. ప్రమోషన్లులో సఫాయి కర్మచారులకు 20 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. సఫాయి కర్మచారులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎఎస్పీ రోహిత్రాజు, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య, మిషన్ బగీరథ ఈఈ తిరుమలేష్, డిప్యూటి వైద్యాధికారి డా సుకృత, డిఎస్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ బెట్టింగ్ కి యువకుడి బలి



వరంగల్ జిల్లా ,ధర్మసాగర్ మండలం, మల్లక్ పల్లి, గ్రామానికి చెందిన పెసరు రామ కృష్ణారెడ్డి,ఆన్ లైన్ బెట్టింగ్ వలన 8 లక్షల వరకు అప్పులు కావడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య కి పాల్పడినాడు. ఆత్మహత్యకు ముందు తన స్నేహితులకి సెల్ఫీ వీడియో పంపిన యువకుడు...

## చిన్న కోడప్గల్ లో ఫారెస్ట్ భూముల సర్వే




కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని చిన్న కొడ ప్గల్ గ్రామపంచాయతీ పరిధిలో గల ఫారెస్ట్ భూములను గ్రామ సర్పంచ్ కవిత శ్రీనివాస్ రెడ్డి ఫారెస్ట్ చైర్మన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సర్వే చేశారు అనంతరం ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఆఫీసర్ పంచాయతీ సెక్రెటరీ మరియు ఏ ఈవో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్.ఎం.పి పి.ఎం.పి నూతన కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మంగళవారం నాడు ఆర్ఎంపి పిఎంపీల నూతన కార్యవర్గాన్ని జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి యాదగిరి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు అనంతరం మండల అధ్యక్షులు బోయిన రాములు ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు సాయిలు ప్రధాన కార్యదర్శి జనార్ధన్ సహకార దర్శి రఘు కోశాధికారి రమణ గౌడ్ కుమ్మరి జితేందర్ మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిది

### ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి



హయత్ నగర్ డివిజన్ పరిధిలోని రంగనాయకుల గుట్టకు చెందిన ఆంజనేయులు కుమారుడు ప్రణవ్ గణేష్(ఒక సంవత్సరం)చిన్నారి ఆరోగ్యం బాగలేకపోవడంతో వారి యొక్క తల్లిదండ్రులు హాస్పిటల్ నందు చేరిక చేయడం జరిగింది.చికిత్స అనంతరం ఈ హాస్పిటల్ బిల్లులతో వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బినగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని సంప్రదించిన.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది. మంగళవారం రోజున 50,000 రూపాయలు చెక్కును మంజూరు అయినా వెంటనే వారికి అందజేశారు.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ..పేదల ఆరోగ్య పరిరక్షణకు సీయం సహాయనిధి కొంత సహాయపడుతుంది.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీయం సహాయనిది అండగా ఉంటుందన్నారు.

ఎల్బినగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం పనిచేస్తాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలుడి తండ్రి ఆంజనేయులు, మధు ముదిరాజ్ పాల్గొన్నారు.

## ధరణి లోపాలను సవరించి,భూ సమస్యలను పరిష్కరించండి




- బిరైతు సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డిబి
- రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని తహసిల్దార్ సుచరితకు వినతి పత్రం సమర్పించారు

ధరణి లోపాలను సవరించాలని భూ సమస్యలు పరిష్కరించాలని యాచారం మండల తాసిల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అంజయ్య హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధరణి లోపాల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులకు రైతుబంధు, రైతు బీమా, రుణ సౌకర్యం రుణమాఫీ, లాంటి ప్రభుత్వ పథకాలు అందకుండా రైతులు నష్టపోతున్నారని అన్నారు.దాంతోపాటు భూమిపై హక్కు కూడా కోల్పోతున్నారు అని అన్నారు. 2016లో ప్రభుత్వం ధరణి వెబ్ సైట్ ప్రారంభించింది కానీ, భూ భూ సమస్యలు ఇంతవరకు పరిష్కారానికి నోచుకోలేదు అని అన్నారు. ఇలా రైతులు నష్టపోకుండా వెంటనే ధరణి లోపాలను సవరించి రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని తహ సిల్దార్ సుచరితకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు తావు నాయక్, గొర్రెల మేకల సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మల్లేష్, ధర్మన్నగూడ సర్పంచ్ భాషయ్య, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ కావాలి జగన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పోలె శివ, యువజన సంఘం నాయకులు జంగయ్య, విప్లవ్ కుమార్, సత్యనారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవులు అయిపోయాక కూడా కనిపించని ఉపాధ్యాయులు





దసరా సెలవులు ముగిశాఖ కూడా పాఠశాలకు ఉపాధ్యాయులు రావటం లేదని మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం మిర్యాలపెంట ప్రాథమిక ఉన్నంత పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ దసరా సెలవులు అయిపోయాక కూడా మళ్లీ సెలవులు పెట్టుకొని ఉపాధ్యాయులు రావడం లేదని.. ఇప్పుడే కాదు ఎప్పుడు రోజులు రోజులు రాకపోవడంతో విద్యార్థులు చదువులో వెనుకబడి ఉంటున్నారని అన్నారు...

ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన సమయపాలన పాటించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన....నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులను సస్పెండ్ చేసి నూతన ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు..

## కుంట్లూర్ లో ఘనంగా పూర్వ విధ్యార్ధుల ఆత్మీయ సమ్మెళనం..

కుంట్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో SSC బ్యాచ్ 2001-2002 పూర్వ



విధ్యార్ధుల ఆత్మీయ సమ్మెళనం ఘనంగా నిర్వహించారు.ఈ సమ్మెళనం లో విధ్యార్ధిని విధ్యార్ధులు తమకు చదువు నేర్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు, తమ విధ్యార్ధి దశలో తీపి గుర్తులను నెమరేసుకున్నారు.ఈ కార్యక్రమంలో SSC బ్యాచ్ 2001-2002 పూర్వ విధ్యార్ధులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ







కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని జాతీయ ఆహార భద్రత చట్టం పై 2013 అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ పీట్లం బాలుర ఉన్నత పాటశాల నుండి విద్యార్థులతో కలసి ర్యాలీగా అవగాహన కల్పించారు . ఈకార్యక్రమంలో పిట్లాం ఏం ఆర్ ఓ రామ్ మోహనరావు ఏం ఈ ఓ దేవిసింగ్ పాటశాల ప్రధాన ఉపాధ్యాయులు గణేష్ రావు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ నిధులతో కరెంటు స్తంభాలు వేయించిన కార్పొరేటర్



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండల్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 9 వ డివిజన్ సంతోష్ నగర్ కాలనీ లో 12 కరెంటు స్తంభాలు వేయించిన కార్పొరేటర్ . ఈ సందర్భంగా 9వ డివిజన్ కార్పొరేటర్ శారద మనోదర్ రెడ్డి మాట్లాడుతూ 4 లక్షల రూపాయల సాధారణ నిధులతో డివిజన్ లోని పలు కాలనీలలో కరెంటు స్తంభాలు వేయడం జరిగిందని తెలియజేశారు. డివిజన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, డివిజన్లోని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
బుధవారం | మేడ్చల్
12 అక్టోబర్ 2022
www.subhatelangana.in


# వరంగల్ లో తెల్లవారు జామున ఘోర విషాధం




తెల్లవారి జామున వెంకటరమణ థియేటర్ జంక్షన్ లో రోడ్డు ప్రమాదం. ఇద్దరు వ్యక్తుల మృతి. సైకిల్ పై యువకుడు మృతి. నాగరాజు(51) లేబర్ కాలనీ, గాంధీనగర్ వాసిగా గుర్తింపు. బైక్ పై ఉన్న యువకుడు మృతి. వరంగల్ పోచమ్మ మైదాన్ టున్ను ,అనే యువకుడిగా గుర్తింపు. ఈ, ఘటనపై దర్యాప్తు చేస్తున్న మిల్స్ కాలనీ పోలీసులు...

# బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు
- పట్టుదలతో చదువుకుని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు గౌరవ మర్యాదలు పెంచాలన్నారు
- సమాజంలో ఆడవారికి కూడా సమాన హక్కులు ఉన్నాయని గుర్తు చేశారు




ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ డే కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు హాజరైనారు. అనంతరం విద్యార్థునీలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రపంచానికి చాటడానికి అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం, సమాజంలో ఆడవారికి కూడా సమాన హక్కులు ఉన్నాయని, బాలికలందరు ఉన్నత చదువులు చదవాలని, పాఠశాల నుండే ఉన్నత ఆశయాలను నిర్దేశించుకోవాలని, పట్టుదలతో చదువుకుని తల్లిదండ్రులకు గౌరవ మర్యాదలు పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృపేష్,డిస్టిక్ ఆఫీస్ శాంతి శ్రీ, హెడ్మాస్టర్ ఝాన్సీ రాణి, షీ టీం శ్రీనివాస్,హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు,చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ నరేష్,సీనియర్ అడ్వకేట్ అరుణ్ కుమార్,ఎంపీటీసీలు మంగ,భరత్,సీడీపీఓ సృజన,పెద్ద సంఖ్యలో విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ముస్లీం సేవాసమితి ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



తల్లాడ ముస్లిం సేవ సమితి ఆధ్వర్యంలో మంగళవారం నిరుపేదలకు చేయూతను అందించారు. ఈ సందర్భంగా తల్లాడ మండలంలోని నారాయణపురం, మల్లారం గ్రామాలకు చెందిన నిరుపేద వృద్ధులకు బియ్యం, నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. వీటిని అధ్యక్షులు షేక్ కమల్, సెక్రెటరీగా షేక్ గాలిబ్, కోశాధికారులు షేక్ మజార్,షేక్ సైదా,గౌరవ అధ్యక్షుడు షేక్ మస్తాన్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సేవాసమితి ద్వారా నిరుపేదలకు,అభాగ్యులకు అండగా ఉంటామని తెలిపారు. రానున్న రోజుల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి,జానీ,అన్వర్,మెహరాజ్,యాకూబ్,సలీం,నిజాం అక్మల్ భాష,ఎండి పాషా హైమద్, షేక్ జానీ,మున్నా తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ దారణేయ్ శ్రీరామరక్ష !!

## పోలీసువారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు !





భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు మండలం లో పోలీసువారి ఆధ్వర్యంలో వాహనదారులు హెల్మెట్ ధరించకపోతే జరుగు ప్రమాదాల గురించి ఈ విధంగా తెలియజేయడం జరిగింది. ఇటీవలికాలంలో ఎన్నో రకాల టూవీలర్ ప్రమాదాలు జరుగుతుదటం మనం ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నాం వాటిలో ముఖ్యంగా వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాలకు గురి అయి అంగవైకల్యం పొందడమే కాకుండా కొన్నిసార్లు మృత్యువాత పడుతున్నారని తెలియపరుస్తూ అదేవిధంగా చిన్న పిల్లలకు మరియు అవగాహన లేని వారికి వాహనాలు ఇవ్వడం వలన ఇతరులను ప్రమాదాలకు గురి చేయడమే కాకుండా వారు కూడా ప్రమాదాల బారిన పడుతున్నారు అని తెలియపరిచారు. ఇటీవలికాలంలో హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవచ్చు అని చట్టం రూపొందించారాని సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మవద్దని తెలియపరుస్తూ అదేవిధంగా హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపి చట్టాలను అతిక్రమించి తమ జేబులకు చిల్లులు వేసుకో వద్దని అంటూనే ప్రమాదాలకు గురి కావద్దని పోలీస్ వారు హెచ్చరించారు.

# నిర్మాణంలో నాణ్యత లోపించడంతో



- ట్రంక్ లైన్ రోడ్లు కుంగిపోతున్నాయి
- కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శాంతి నగర్ లో ఉన్నటువంటి ట్రంక్ లైన్ నిర్మాణంలో నాణ్యత లోపించడం వల్ల భారీ వాహనాలు వెళ్లినప్పుడు వాటి పై ఉన్న రోడ్ కుంగిపోయింది. కాలనీలో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి ఘటన స్థలాని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ట్రంక్ లైనల నిర్మాణంలో నాణ్యత లోపించడం వల్లనే ఇలాంటి ఘటనలు ఏర్పడతున్నాయి. అని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి కాంట్రాక్టర్లపై ట్రంక్ లైన్ నిర్మాణంలో సరేనా నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులకి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్,ఎస్ బి అధికారులు వాహిని,బాలు నాయక్, శానిటేషన్ సూపర్వైజర్ మధు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# "ఆసరా పెన్షన్ ల పంపిణీ"

- కరాడి శ్రీలత అనిల్ కుమార్




తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ బిజెపి ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆసరా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఉమార్ ఖాన్ గూడ,సంఘీ నగర్ లో ఆసరా పింఛనలను వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు అర్హత కలిగిన లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరాడి శ్రీలత అనిల్ కుమార్ కౌన్సిలర్ మాట్లాడుతూ.. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి ఆమోదం పొందిన వారికి గుర్తింపు కార్డు ఇవ్వడం తోపాటు నగదు పంపిణీ చేయడం జరిగింది. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూడా భవిష్యత్తులో ఆసరా పెన్షన్ ఇప్పించేందుకు మా వంతుగా ప్రయత్నం చేస్తామని లబ్ధిదారులకు అందరికీ ప్రభుత్వం నుంచి ఆసరా పెన్షన్ ద్వారా వచ్చేటటువంటి నగదు ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. రానివారు ఎవరు కూడా ఆధర్యపడవద్దని భవిష్యత్తులో ప్రభుత్వం ద్వారా అందరికీ న్యాయం జరిగేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నల్ల మల్లారెడ్డి, నల్ల బాల్ రెడ్డి,మెడికల్ లక్ష్మారెడ్డి, వైభవ్,వర్ధ రంగనాథ్ గౌడ్,పండుగల రాము,పుట్టల శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది,పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పగడాల కనకయ్య ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



యాచారం మండలం తాడిపర్తి గ్రామానికి అనుసంధానమైన గొల్లగూడ గ్రామానికి చెందిన నలుగురు చిన్నారులు గత వారం రోజుల క్రితం మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న పగడాల కనకయ్య ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ ముత్తు గ్రామానికి విచ్చేసి జరిగిన విషాద సంఘటన వల్ల నలుగురు చిన్నారులను కోల్పోయిన కుటుంబాలకు మనో ధైర్యంగా ఉండాలని, పరామర్శించి వారికి ఆర్థిక భరోసాగా కాశీం కుటుంబానికి 20000, రజాక్ కుటుంబానికి 10000, హుస్సేన్ కుటుంబానికి 10000 రూపాయలను ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా కుందరపు మధు నాలుగు గురు చిన్నారుల పేరిట తన వంతు బాధ్యతగా 5 వేల రూపాయలను అందించారు. జరిగిన సంఘటన అందరి మనసులను చలించెల, తమ వంతుగా మానవీయ కోణంలో కుటుంబాల నిబ్బరకు, అందరూ ముందుకు రావాలని కోరారు. ఇలాంటి సహాయం చేసిన పగడాల కనకయ్య ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ ముత్తు, మధు లకు గ్రామ సర్పంచ్ రమేష్ ప్రత్యేక దన్యవాదాలు తెలిపాడు.

# మునుగోడు లో కూసుకుంట్ల విజయం ఖాయం

మంగళవారంరోజు మునుగోడు నియోజకవర్గం లోని ఉప ఎన్నికలలో భాగంగా కారు గుర్తుకు ఓటు వేసి అధిక మె జా రిటీతో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గా రి ని గెలిపించాలని ఇందుర్తి గ్రామంలో ప్రచారం నిర్వ హిస్తు న్న జనగామ జిల్లా ఎంపీపీ ల ఫోరం అధ్యక్షురాలు , లిం గాల ఘనపురం ఎంపీపీ గౌరవ చిట్ల జ యశ్రీ ఉపేందర్ రెడ్డి గారు, లింగాల ఘనపురం TRS పార్టీ మండల అధ్యక్షుడు బసవగాని శ్రీనివాస్ గారు , లి ం గాల ఘనపురం మండల TRS పార్టీ మహిళ అధ్యక్షురాలు కవిత గారు, మండల యూత్ ప్రెసిడెంట్ గ ట్ట గల్ల శ్రీ హ రి, సోషల్ మీడియా ఇంచార్జ్ గాదెపాక విష్ణు, మరియు లిఇందుర్తి గ్రామానికి సంబంధించిన నాయకులు మరియు కార్యకర్తలు

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్
- డ్రైనేజీ సమస్య పరిష్కారం కోరుతూ జీఎంకు ఫిర్యాదు

ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ అన్నారు. సాహెబ్ నగర్ గ్రామంలో వడ్డెరబస్తీలోని భూగర్భ డ్రైనేజీ సమస్య గురించి తన దృష్టికి వచ్చిన వెంటనే లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ స్పందించారు. భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. త్వరితగతిన ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. అందుకు జీఎం సానుకూలంగా స్పందించారు. తక్షణమే భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించినట్లు లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ తెలిపారు.

# మహాకాళ లోక్ లోకార్పణం





భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా పరిధిలోని 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన ఉజ్జయినిలో కొత్తగా పునర్నిర్మించిన మహాకాళ్ కారిడారు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ,జాతికి అంకితం చేసారు.
బిజెపి జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా, ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ , అధ్వర్యంలో మహాకాళ్ లోక్ లోకార్పణ ప్రత్యక్ష ప్రసారం వరంగల్ తూర్పు నియోజకవర్గం కాశీబుగ్గ లోని కాశీవిశ్వేశ్వర దేవాలయం లో మరియు ఖిలావరంగల్ 38వ డివిజన్ లో బిజెపి నాయకులు కొప్పుల క్రాంతి ఆధ్వర్యంలో ఏర్పాటు ప్రత్యేక స్క్రీన్ పై కార్యక్రమాన్ని వీక్షించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ నాయకులు గంట రవికుమార్,
ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా పదాదికారులు, జిల్లా మోర్చా నాయకులు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com